
అద్దంకిలో ఓటర్లకు నమస్కరిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి


చీరాల పోలింగ్ బూత్ వద్ద ఇలా..

పోటెత్తిన ఓటరు..
వెల్లివిరిసిన చైతన్యం

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- కిటకిటలాడిన పోలింగ్ బూత్‌లు
- ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు

సాక్షినెట్ వర్క్: ఉదయం 6.30 గంటల సమయం అడుగులన్నీ పోలింగ్ బూత్ వైపే వేశాయి. సార్వత్రికల ఎన్నికల సందర్భంగా ఓటర్లు పోటెత్తారు. ఎక్కడికక్కడా.. ఎక్కడి నుంచో భారీగా తరలి వచ్చారు. సోమవారం జరగుతున్న ఎన్నికల్లో ఏ పోలింగ్ బూత్ చూసినా కిక్కిరిసిపోతున్నాయి. ఆదివారం రాత్రికే అధికారులు, ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ బూతుల్లోకి చేరుకొని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈవీఎం మిషన్లు, వీవీప్యాట్‌లు, తదితర ఎన్నికల సామగ్రితో సర్వం సిద్ధమయ్యారు. ఉదయం 6 గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. చీరాల, అద్దంకి పర్చూరు నియోజకవర్గాల్లో ఓటర్లు బారులు తీరారు. ఎలాగైన సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నా ఉద్దేశంతో ఓటర్లు పక్కాగా పోలింగ్ కేంద్రాలకు తరలారు.

అక్కడక్కడా మొరాయించిన ఈవీఎంలు..

యద్దనపూడి మండలం చిమటావారిపాలెంలో ఈవీఎం మొరాయించటంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మార్టూరు మండలం ద్రోణాదుల ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయలేదు. ఈసార్వత్రిక ఎన్నికల్లో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోంది. సరైన సదుపాయాలు లేక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. క్యూలైన్లలో షామియానాలు, మంచినీరు తదతర వంటివి సమకూర్చలేక పోయారు. అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అద్దంకి పట్టణంలోని భవాని సెంటర్ ఎల్ఆర్ ఎయిడెడ్ పాఠశాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

గంటగంటకూ ఊపందుకున్న పోలింగ్..

పర్చూరు నియోజకవర్గంలో 9 గంటల వరకు 12.1 శాతం, 11 గంటల వరకు 22.1 శాతం, మధ్యాహ్నం 48.81 పోలింగ్ శాతం నమోదైంది. మధ్యాహ్నం 3 గంటలకు 64.60, సాయింత్రం 73.38 శాతం నమోదైంది. అద్దంకి నియోజకవర్గంలో 9 గంటల వరకు 11.20 శాతం, 11 గంటల వరకు 27.80 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 46.22, మధ్యాహ్నం 3 గంటలకు 62.9 శాతం, సాయింత్రం 7 గంటలకు 82.08 శాతం పోలింగ్ నమోదైంది.

ఓటెత్తిన చీరాల..

చీరాల: చీరాల నియోజకవర్గంలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 6 గంటల నుంచే మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున క్యూలైన్లలో నిలుచున్నారు. ఎన్నికల అధికారులు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. చీరాల నియోజకవర్గంలో ఉదయం 9 గంటలకు 11.09 శాతం, 11 గంటలకు 28.09 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 38.08 శాతం, 3 గంటలకు 50.99 శాతం, సాయంత్రం 4 గంటలకు 62.03 శాతం పోలింగ్ నమోదైంది. ఎమ్మెల్యే కరణం బలరాం రామకృష్ణాపురంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. చీరాల 82, 85 పోలింగ్ బూత్ పరిధిలో టీడీపీ నేతలు డబ్బులు ఇవ్వలేదని ఆందోళన చేసిన ఓటర్లు, పోలీసులు రావడంతో వెళ్లిపోయారు. చీరాల మండలం రామకృష్ణాపురంలోని 132వ పోలింగ్ బూత్‌లో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే చీరాల కొత్తపేట పంచాయతీ 150 బూత్‌లో ఎమ్మెల్సీ పోతులు సునీత, సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయింత్రం 6 గంటల వరకు క్యూలో ఉన్న వారికి ఓటేసే అవకాశం ఉంది. నియోజకర్గంలో మొత్తం 83.32 పోలింగ్ శాతం నమోదైంది.


వలపర్ల జెడ్పీహెచ్ఎస్‌లో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు

పోలింగ్‌కు వరుణుడి అడ్డంకి

అద్దంకి: వరుణ దేవుడికి కాస్తంతా కుళ్లుపుట్టినట్లుంది. రాష్ట్రంలో ఓటర్ల జాతర జరుగుతుంటే వరణులు మాత్రం నేనేమి తక్కువ కాదంటూ పోలింగ్ కొంచెంసేపు అడ్డుకున్నాడు. అద్దంకి, బల్లికురువ మండలాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సుమారు గంట పాటు ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. అయితే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వాన తడుస్తూ క్యూలైన్లలో నిల్చొని ఓటు వేశారు.


రావినూతలలో షామియాన నీడలో ఉన్న ఓటర్లు

చీరాల: చీరాల ఎన్నికలు ఘర్షణలకు దారితీశాయి. తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంఎం కొండయ్య, ఆమంచి కృష్ణమోహన్‌లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులకు గాయాలయ్యాయి. ఓపిక నశించిన కొందరు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు వైఎస్సార్‌నేతలపై వాగ్వివాదానికి దిగారు. నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాలతో పాటు, చీరాల మున్సిపాలిటీలో 218 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయాన్నే ఓటేసేందుకు ఓటర్లు బారులు తీరారు. ఓటేసేందుకు ఓటర్లు రాకుండా సాయంత్రం 3 గంటల నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో పోలింగ్ కేంద్రాలు కిక్కిరిశాయి. సాధారణంగా జరగగా మధ్యాహ్నం నుంచి పోలింగ్ సరళిలో మార్పులు వచ్చాయి. గ్రామ పంచాయితీల్లో జరిగిన ఈ ఎన్నికల్లో పిట్టువారిపాలెం, గవినివారిపాలెం, దేవినూతల, బుర్లవారిపాలెం గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హైద్రాబాద్, విజయవాడ, చెన్నై తదితర దూర ప్రాంతాలలో ఉన్న ఓటర్లు కూడా స్వగ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఒన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు శేషగిరి రావు, సోమశేఖర్, సత్యనారాయణ ఎస్సైలు, జిల్లా పోలీసులతో పాటుగా ఆక్టోపస్, సీఐఎస్ఎఫ్, ఏపీఎస్పీ, ఎస్‌పీఎఫ్, ఏఆర్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశా స్థానిక పోలీసులతో ఎన్నికల బందోబస్తు నిర్వహించారు.


చీరాల: ఎంత సమయమైనా సరే ఓటేయాల్సిందే..


వేటపాలెంలో ఓటేయడానికి వస్తున్న దివ్యాంగురాలు



వేటపాలెంలో ఓటు వేశానని చూపుతున్న యువతులు


వేటపాలెంలో వృద్ధురాలిని ఓటేసేందుకు తీసుకువస్తున్న కుటుంబ సభ్యుడు


తూర్పుతక్కెళ్లపాడులో ఓటు వేయడానికి వచ్చిన వృద్ధుడు


కారంచేడులో వృద్ధుడిని బయటకు తీసుకు వస్తున్న సహాయకులు


అద్దంకిలో రిక్షాపై ఓటు వేయడానికి వచ్చిన దివ్యాంగురాలు


చీరాలలో గోడ చాటు నీడలో నిల్చున్న ఓటర్లు


చీరాలలో క్యూలో నిల్చొని ఉన్న ఓటర్లు



చీరాల బూత్ నంబర్ 85లో బారులు తీరిన ఓటర్లు


సంతరావూరులో షాయమియాన నీడలో..


పెదఅంబడిపూడిలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిలబడిన ఓటర్లు


అద్దంకిలో కురుస్తున్న జోరు వర్షం


అద్దంకిలో వర్షంలో తడుస్తూ వరుసలో నిలబడిన ఓటర్లు


తూర్పుతక్కెళ్లపాడులో ఓటు వేయడానికి వచ్చిన వృద్ధుడు


చినకొత్తపల్లిలో ఓటర్లు.. ఇలా


అద్దంకి ప్రకాశం జూనియర్ కాలేజీలో ..


అద్దంకి కాకానిపాలెంలో బారులు తీరిన ఓటర్లు

పోలింగ్ బూత్‌లోనే ఆమంచి ప్రచారం


వేటపాలెంలో పోలింగ్ బూత్‌లకు అడ్డుగా నిలిపి ఉంచిన టీడీపీ నాయకులు


వేటపాలెంలో పోలింగ్ బూత్‌ల్లో అబివాదం చేస్తున్న ప్రచారం చేస్తున్న కృష్ణమోహన్

వేటపాలెం: కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమంచి కృష్ణమోహన్ వేటపాలెం జెడ్పీహెచ్ హైస్కూల్, బీబీహెచ్ జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ల్లో తన అనుచరులు దాదాపు 30 మందిని వెంట బెట్టుకొని పోలింగ్ బూత్‌లో ఓటర్లుకు అభివాదం చేస్తు ప్రచారం చేశారు. అయినప్పటికి పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. టీడీపీ అభ్యర్థి కుమారుడు ఆరు కార్లతో పోలింగ్ బూత్‌ల వద్ద హల్‌చల్ చేశాడు. టీడీపీ అభ్యర్థి కొండయ్య కుమారుడు ఆరు కార్లతో తన అనుచరులతో వేటపాలెం జెడీ హైస్కూల్ పోలింగ్ బూత్ ముందు కార్లు ఆపి హల్‌చల్ చేశారు.

ఓటు వేయడానికి వచ్చి వృద్ధుడి మృతి

పర్చూరు (చినగంజాం): ఓటు వేయడానికి వచ్చిన ఓ వృద్ధుడు సొమ్మసిల్లి పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. అందిన వివరాల మేరకు.. సోమవారం పర్చూరు మండలం వీరన్నపాలెం గ్రామానికి చెందిన గోరంట్ల సుబ్బారావు (74) ఉదయం ఓటు వేయడానికి గ్రామంలో పోలింగ్ బూత్‌కు వచ్చాడు. ఈక్రమంలో క్యూలైన్‌లో నిలబడిన సుబ్బారావు తీవ్ర అస్వస్థతకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయం

చీరాల: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలలో చీరాలలో ఎన్నడూ జరగని విధంగా పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కరణం వెంకటేష్, టీడీపీ పార్టీ అభ్యర్థిగా ఎంఎం కొండయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్ బరిలో నిలిచారు. పోటాపోటీగా జరిగిన త్రికోణ పోటీలో పోలింగ్ శాతం అధికంగా నమోదైంది. ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం తమ వంతు ప్రచారం హోరెత్తించారు. అయితే చీరాల నియోజకవర్గంలో పార్టీకే విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలంలో చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలందరూ లబ్ధి పొందారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వారి గడప వద్దకు చేరాయి. గత ప్రభుత్వాలు చేయని పలు సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీ చేయడం పాటు గెలుపు గుర్రాలకు ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వడంతో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని తెలుస్తుంది.

చీరాలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కరణం వెంకటేష్ పోటీలో నిలిచారు. చీరాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ఆయన తనయుడు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ నియోజకవర్గ ప్రజలకు మౌళిక వసతులు కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలను వారికి చేరువ చేయడంలో సఫలీకృతం అయ్యారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చీరాల నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పోటెత్తారు. ఉదయం 6.30 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ సమయం ఉన్నా పలు పోలింగ్ కేంద్రాల్లో రాత్రి అయినా ఓటు వేసేందుకు బారులు తీరారు. చీరాల మండలంలో హరిప్రసాద్ నగర్, గంజిపాలెం, వేటపాలెం మండలంలో రామన్నపేట, వేటపాలెంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లలో సమయం దాటినా పోలింగ్ కొనసాగింది.

చీరాల రూరల్ : చీరాలకు 18 కిలో మీటర్ల దూరంలో బాటప్ల జిల్లాకు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న దేవినూతల గ్రామంలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు ఎంతో ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం ఈ బూత్‌లో ఓటర్లు 1100 పైగా ఉన్నాయి. అయితే పోలింగ్ ప్రారంభమైన నాటినుండి ఓటర్లు తమ ఓటు హక్కును ఎంతో ప్రశాంతంగా వినియోగించుకున్నారు.